క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రంలో తనిఖీలు

గంట్యాడ: పెదవేమలి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ బి.శ్యామ్‌కుమార్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ట్రక్ షీట్ల జనరేషన్, ఇంతవరకు ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయించుకునే ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ట్రక్ షీట్‌లను త్వరితగతిన జనరేట్ చేసి రైతుల కు ఇబ్బంది లేకుండా చూడాలని వీఏఏ ప్రమీల, సిబ్బంది మణికంఠ, తులసికి సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

చీపురుపల్లి: స్థానిక లయన్స్, స్టార్స్ లయన్స్ క్లబ్ సంయుక్తంగా లయన్స్‌క్లబ్ హాలులో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విజ యనగరానికి చెందిన సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు శిబిరంలో సాధారణ, ఈఎన్‌టీ విభాగాల్లో వైద్య సేవలందించారు. చీపురు పల్లి, గరివిడి పరిసర ప్రాంతాలకు చెందిన 83 మంది వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. ఆరుగురికి ఉన్నత వైద్యం కోసం రిఫర్ చేశారు. అవ సరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేశారు. లయన్స్, స్టార్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్.వి.దుర్గారావు, ఎస్.వి.జి. శ్రీనివాసరా వు, జోనల్ ప్రతినిధి ఎస్.సన్యాసిరావు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యం



పథకాల బోర్డును అవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు

గుర్ల: పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు , వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్య నారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని సొలిపిసోమరాజు పేటలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో ప్రచారం చేశారు. మండల జేసీఎస్ కన్వినర్ బె ల్లాన బంగారునాయు డు, మండల వైఎస్సార్‌సీపీ అ ధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, నాయకులు బోళ్ల సుబ్రహ్మణ్యం, బడుగంటి వెంకటరమణ, పైడిరాజు, నారాయణప్పుడు, గోవింద్ పాల్గొన్నారు.

బిందుసేద్యంతో బహుళ ప్రయోజనాలు

జామి: బిందుసేద్యంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను సద్విని యోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ(ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్) పీడీ పి.ఎస్.వి. లక్ష్మీనా రాయణ రైతులకు సూచించా రు.మండలంలోని అలమండ గ్రామానికి చెందిన రైతు ఎల్.వెంకటరావు వ్యవసాయక్షేత్రంలో అమర్చిన బిందుసేద్యం పరికరాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అలమండ, జామి,మామిడిపల్లి గ్రామాల్లో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను రైతులకు అందించామని చెప్పారు. మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావు, సిగ్నెట్ కంపెనీ జిల్లా కో–ఆర్డినేటర్ బి.సురేష్, మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారి ఎ.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎంపీఈఓ సతీష్, శివ పాల్గొన్నారు.

పండగకు ప్రత్యేక సర్వీసులు

శృంగవరపుకోట: సంక్రాంతి పండగ ప్రయాణికులకు శృంగవరపుకోట డిపో నుంచి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్న ట్లు డిపో మేనేజర్ కె.రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అల్ట్రా డీలక్స్ బస్సులు 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు హైదరాబాద్ వెళ్లి, తిరు గు ప్రయాణంలో 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు బయలుదేరుతాయని పేర్కొన్నారు. ఈబస్సుల్లో సాధారణ చార్జీలు వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

మిల్లర్లతో సమావేశం

బొండపల్లి: ధాన్యం సేకరణకు సంబంధించి మండలంలోని మూడు మిల్లుల యజమానులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలం నాయుడు, తహసీల్దార్ ప్రసాదరావు మంగళవారం సమావేశం నిర్వహించారు. ధాన్యం తూకం వేసే వేబ్రిడ్జిలో తేడాలు రాకుండా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతుల నుంచి ధాన్యం సేకరించాలని చెప్పారు. ధాన్యం సేకరణకు సంబంధించి లక్ష్యం పూర్తయ్యిందని, టార్గెట్ పెంచేలా జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలని మిల్లర్లు కోరారు. వెంటనే ఎంపిపి సివిల్ సప్లయ్ డీఎస్‌ఓ, డీఎంతో మాట్లాడారు.టార్గెట్ పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిల్లుల యజమానులు మీసాల తులసీరాం, దేవుడు,రమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి



చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీలో నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ శిరీష తదితరులు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు ఉత్సవాలు చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని గ్రామాల్లో కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో నూతనంగా మంజూరైన వారితో పాటు పాత లబ్ధిదారులకు రూ.3 వేల పింఛన్ మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు తలుపుతట్టి ఠంచన్‌గా పింఛన్ అందజేస్తున్నారని చెప్పారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం పాటు పడుతున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

– చీపురుపల్లి/బొండపల్లి/గంట్యాడ/చీపురుపల్లిరూరల్/దత్తిరాజేరు/గుర్ల



బొండపల్లి: దేవుపల్లిలో పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కాపుశంబాంలో వృద్ధులకు పింఛన్ అందజేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు



దత్తిరాజేరు: గడసాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు



గుర్ల: భూపాలపురంలో వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు



చీపురుపల్లిరూరల్: పుర్రేయవలసలో పింఛన్ అందజేస్తున్న నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): అర్తమూరులో లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేస్తున్న సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ గురునాయిడు



గంట్యాడ: పెదవేమలిలో వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న ఎంపీటీసీ భవాని, సర్పంచ్ పాపునాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కొండపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పి.ప్రమీల, వైస్ సర్పంచ్ కార్తీక్

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా జామి మండలంలోని అలమండ, గజపతినగరం మండలంలోని పురిటిపెంట, వేపాడ మండలంలోని రామస్వామిపేట, గుర్ల మండలంలోని చుక్కపేటలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలకు వచ్చిన ప్రజలకు వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

– జామి/గజపతినగరం/వేపాడ/గుర్ల



జామి: అలమండలో నిర్వహించిన వైద్య శిబిరంలో సేవలందిస్తున్న వైద్యసిబ్బంది



గుర్ల: చుక్కపేటలో రోగులకు మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



వేపాడ: రామస్వామిపేటలో చిన్నారికి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రాజశేఖర్



గజపతినగరం: పురిటిపెంటలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, తదితరులు

- ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ అమలు చేశారు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ మేలు: ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయం సాధ్యమైందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. ప్రతిపక్షనేత హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు అయిదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ శతశాతం అమలు చేశారన్నారు. ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు సమప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు.125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ప్రభుత్వం నిర్మించిందని, దీన్ని త్వరలో సీఎం జగన్ ఆవిష్కరించనున్నారని తెలిపారు. వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడతలో భాగంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణమాఫీ డబ్బులను ఈనెల 23న ప్రభుత్వం జమచేయనుందని, వైఎస్సార్ చేయూత పథకంలో భాగంగా 45 నుంచి 60 ఏళ్ల మధ్య మహిళలకు ఫిబ్రవరి 5న రూ.18,500 చొప్పున అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను పండగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, రేగ సురేష్(గోవింద), పప్పల గురినాయుడు, గేదెల జగదీశ్వరరావు, శీర రమణ, పి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



బొండపల్లి: గొట్లాం హైస్కూల్‌లో భోగి మంట చుట్టూ నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



మెరకముడిదాం: సన్‌రైజ్ పాఠశాలలో హరిదాసులు, సోదమ్మల వేషధారణలో విద్యార్థులు



శృంగవరపుకోట: గౌరీ విద్యా నికేతన్ పాఠశాలలో వేసిన భోగి మంట

బొండపల్లి: గొట్లాం హైస్కూల్‌లో హెచ్ఎం శ్రీరామాచారి ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి సంబరాల్లో సందడి చేశారు. ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. భోగి మంట చుట్టూ నృత్యాలు చేశారు. అతిథిగా పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ హాజరయ్యారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: పట్టణంలోని గౌరీ విద్యా నికేతన్ శ్రీరవితేజ తదితర పాఠశాలల్లో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.

మెరకముడిదాంలో..

మెరకముడిదాం: స్థానిక సన్‌రైజ్ స్కూల్‌లో ఆ పాఠశాల డైరెక్టర్ ఏ.నాగరాజు, కరస్పాండెంట్ అరుణ, ప్రిన్సిపాల్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా వేసిన సెట్, ఎడ్లబండి, బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి.

అగ్నిప్రమాద బాధితులకు సహాయం



అగ్నిప్రమాద బాధితులకు వంట పాత్రలు అందజేస్తున్న సిరిసహస్ర

చీపురుపల్లి: మండలంలోని గత్నలవలస గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుం బాలకు చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర మంగళవారం తనవంతు సహాయం చేశారు. బాధితులు బెల్లాన భద్రయ్య, బెల్లాన భవానీ కుటుంబ సభ్యులను ఓదార్చి, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్, స్టీల్ సామాన్లు, దుప్పట్లు అందజేశారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం ప్రారంభం



కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి

లక్కవరపుకోట: మండలంలోని చందులూరు ఎస్సీ కాలనీలో రూ.6 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఎల్.కోట, వేపాడ ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, ఎంపీటీసీ యడ్ల కిశోర్‌కుమార్, కొత్తవలస మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల సత్యా రావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

గజపతినగరం: 'అ,ఆ' ఫౌండేషన్ 2024 క్యాలెండర్‌ను గజపతినగరం సివి ల్ కోర్టులో బార్ అసోసియేషన్ నియోజకవర్గ కన్వీనర్ గెద్దాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. సీనియర్ న్యాయవాదులు రమేష్ రాజు, దేవుడు, రాము నాయుడు, కొల్లూరు సాయిశేఖర్, గండి అప్పలనాయుడు, శీరవాసు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్మృతివనం పోస్టర్ల ఆవిష్కరణ



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివారావు

- విజయవాడలో రూ.400 కోట్లతో అంబేడ్కర్ స్మృతివనం
- ప్రారంభోత్సవానికి ప్రజలు తరలిరావాలి: ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: విజయవాడలోని స్వరాజ్ మైదానంలో రూ.400 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతివనాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఈనెల19న ప్రారంభించనున్నారని, ఈకార్యక్రమానికి ప్రజలంతా తరలిరావాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. సంబంధిత వాల్ పోస్టర్లను మండలం లోని చందులూరు గ్రామంలోని అంబేడ్కర్‌కళావేదిక వద్ద మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భం గా మాట్లాడుతూ విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ మహా శిల్పాన్ని ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం జరుగుతోం దన్నా రు. ప్రభుత్వ పదవుల్లో దళితలకు పెద్దపీట వేశారని తెలిపారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు దళితులను అవమానిస్తూ పలు సందర్భాల్లో మాట్లాడారని, దళితులుగా ఏవరైనా పుట్టాలనుకుంటున్నారా అని చులకనగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. విజయ వాడలో అంబే డ్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలు తరలి రావాలని కోరారు. ప్రతీ సచివాలయం నుంచి ఐదుగురు వ్యక్తులను ప్రభుత్వ ఖర్చులతో తీసుకువెళుతున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, లక్కవరపుకోట, వేపా డ ఎంపీపీలు శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, చందులూరు ఎంపీటీసీ యడ్ల కిశోర్‌కు మార్, కొత్తవలస మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పార్టీ నాయకులు యడ్ల సత్యారావు,ఎం.రామారావు,కె.దేముడు,పైడన్న ,పెదిరెడ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన తప్పనిసరి



రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ త్రివినాగ్

చీపురుపల్లి: ఎన్నికల నిబంధనలపై అన్ని రాజకీయ పార్టీలు అవగాహన కలిగి ఉండాలని ట్రైనీ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో మంగళవారం ఆయన వారాంతపు అవగాహ న సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన సూచనలు, సలహాలు తప్పని సరిగా అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశా ల మేరకు జనవరి 22న ఓటర్ల తుది జాబితా వెలువరించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీఓ బి.శాంతి, చీపురుపల్లి, గరివిడి తహసీల్దార్‌లు ఎం.సురేష్, టి.గోవింద్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీల వితరణ

శృంగవరపుకోట: స్థానిక శాఖా గ్రంథాలయానికి మండలంలోని చుక్కవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మోపాడ తులసీరామ్ రూ.5వేల విలువ చేసే రీడింగ్ కుర్చీలు, ప్లాంక్స్ మంగళవారం అందజేశారు. దాతకు పాఠకులతో పాటు గ్రంథాలయ అధికారి దామోదర్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓటుహక్కు ఎంతో విలువైనది



ఓటు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

చీపురుపల్లిరూరల్: ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటుహక్కు ఆవశ్యకతను తెలుసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. మండలంలోని పత్తికాయవలస సమీపంలోని ఫుడ్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికులకు ఓటుహక్కు వినియోగం, ఆవశ్యకతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఐదేళ్ల కోసారి జరిగే ఎన్నికల్లో ప్రజలకు మేలుచేసే నాయకులను ఓటు హక్కుతో ఎన్నుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.శాంతి, తహసీల్దార్ ఎం.సురేష్, డీటీ సంతోష్, కార్మికులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

లక్కవరపుకోట: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించాలని ఎస్.కోట నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శనదొర సూచించారు. మండలంలోని మా మహామాయ కర్మాగారంలో మంగళవారం ఓటరు అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఓటు ఆవశ్యకత, వినియోగంపై కార్మికులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి, ఎన్నికల డీటీ నారాయణమ్మ, ఎన్‌జీఓ ప్రతినిధి డి.సూర్యారావు, కర్మాగార ప్రతినిధులు మురళీవర్మ పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా



నృత్యం చేస్తున్న విద్యార్థులు

గుర్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీవీఈఓ ఆర్.సురేష్, ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భం గా విద్యార్థులు చేసిన నృత్యాలు, తర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చందులూరులో రక్తదాన శిబిరం

లక్కవరపుకోట: చందులూరులో ఎంపీటీసీ యడ్ల కిశోర్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ప్రారంభించారు. విశాఖపట్నానికి చెందిన ఏఎస్ రాజా బ్లడ్‌బ్యాంకు సిబ్బంది శిబిరంలో 48 మంది యువకుల నుంచి రక్తం సేకరించారు.